# ఈనాడు
## తూర్పుగోదావరి

మంగళవారం 18 జూన్ 2019 .. 16 పేజీలు


## ప్రాంగణ పరిశుభ్రతకు చర్యలు

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: జేఎన్టీయూకే ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందని ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు సూచించారు. విశ్వవిద్యాలయంలోని వీసీ సమావేశ మందిరంలో వ్యర్థాల రీసైక్లింగ్ విధానంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇండియన్ టొబాకో కంపెనీ అనుబంధ సంస్థ అయిన వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్‌తో వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసే విధానం గురించి ఐటీసీ సీనియర్ మేనేజర్ ఉమాకాంత్, ఎస్పీసీ కన్సల్టెంట్ రమేష్ సత్యం, సమన్వయకర్త యు.హేమ మహేశ్వరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉపకులపతి ప్రొ. ఎం. రామలింగరాజు మాట్లాడుతూ జేఎన్టీయూకే ప్రాంగణంలోని వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేసి పునర్వినియోగించుకునేలా తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల్లో పాటించేలా ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డా.కె.వెంకటరెడ్డి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.ఐ.శాంతిప్రభ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, విభాగాధిపతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపకులపతి రామలింగరాజు

## నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం

**జేఎన్‌టీయూకేలో వారం రోజుల పాటు నిర్వహణ**

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: 'అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ వెల్డింగ్' శిక్షణ తరగతులు అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు ఎంతో దోహదపడతాయని ఆర్ అండ్ డీ డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. జేఎన్టీయూకేలోని పెట్రోలియం ఇంజినీరింగ్, పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ సెమినార్ హాల్లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, భువనేశ్వర్‌లోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ సంయుక్తంగా ఈ శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణలు పరిశోధక విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఆధునిక వెల్డింగ్ పద్ధతులు, నానో పదార్థాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా అధ్యాపకులు అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై దృష్టిసారించి విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు 22వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా జేఎన్టీయూకే తరఫున డాక్టర్.డి లింగరాజు, వి.వరప్రసాద్, సీఈటీ నుంచి డా.ప్రమోద్ కుమార్ పరిడా, స్మితాంజలి బెహరా, రునుదాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఏలోని అయోవా వర్సిటీ డైరెక్టర్ డా.పి.ఎన్.రావు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.కె.మీరాసాహెబ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, జేఎన్టీయూకే అనుబంధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ.వి.రవీంద్రనాథ్



పాల్గొన్న అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు